



పక్షులను ప్రేమించిన వ్యక్తి

పక్షులను ప్రేమించిన వ్యక్తి












అనగా అనగా ఒక పచ్చటి, దట్టమైన అడవిలో

పక్షులను ప్రేమించే ఒక వ్యక్తి ఉండేవాడు.

అడవిలోని (దాదాపు!) అన్నీ రకాల పక్షుల భాష అతడికి వచ్చు.



అతడు ఆటల గురించి, గూడు కట్టుకోవటం గురించి, సైకిళ్ల గురించి, పురుగుల గురించి పక్షులతో తరచూ మాట్లాడుతుండేవాడు.



అతడు పక్షులతో కలిసి సరదాగా గడిపేవాడు...



వాటికి స్నానానికి ఏర్పాట్లు చేసేవాడు.

... నక్షత్రాలు
నిండిన ఆకాశం
కింద సంగీత
కార్యక్రమాలు
నిర్వహించేవాడు.



ఇలా ఉండగా, ఒక రోజు ఒక దుర్వార్త వచ్చింది!





కొంతమంది వేటగాళ్లు పొడవాటి,
మెరిసే తుపాకులు పట్టుకుని
అడవిలోకి ప్రవేశిస్తున్నారు.






ఆ వార్త విని భయపడిపోయిన పక్షులు వెంటనే
తమ స్నేహితుడి దగ్గరకు వెళ్లాయి.

వాటికి తాను సహాయపడగలడా?


అతడికి ఒక ఉపాయం తట్టింది.

అదేమిటో మీరు ఊహించగలరా?






వేగంగా ఎగిరే మూడు పక్షులను బ్రష్షులు, ఎర్ర రంగు తెమ్మని పంపించాడు.





ఈలోగా, నిశ్శబ్దంగా ఉన్న అడవి గుండా వేటగాళ్లు ముందుకు సాగుతున్నారు.

ఉన్నట్టుండి వాళ్లు చెట్ల మధ్య ఖాళీగా ఉన్న ప్రదేశంలోకి వచ్చారు.



అక్కడ వాళ్లకి ఒక దృశ్యం కనిపించింది...

ఆ దృశ్యం చూసిన వేటగాళ్లు సిగ్గుతో తలలు వంచుకున్నారు.






వాళ్లు వెంటనే వెనుదిరిగి అడవి

నుంచి వెళ్లిపోయారు.

వేట కోసం మళ్లీ అడవికి రామని

వాళ్లు ఒట్టు వేశారు!

పచ్చటి అడవిలో పక్షులన్నీ మళ్ళీ సంతోషంగా ఉన్నాయి.



మీరు కూడా సంతోషంగా ఉన్నారు కదూ!

అయిపోయింది



